6134/14 MO 41/7 4219 2171

మోహనరావు గుండె రాయిచేసికొని సుశీలను పంపడానికి సిద్ధపడ్డాడు. సుశీలకూడా బహుకష్టంమీదనే లెక్కిస్తూ "నేనుచాలాత్వరగా నేవస్తాను. మీరుమాత్రం హోటలుకు సరిగా వేళకుపోయి భోజనం చెయ్యండి వేళకానివేళలయందు చిరుతిళ్లు తినకండి. శరీరం పాడైపోతుంది. సినీమాలకు తరచుపోకండి. ఒకవేళ వెళ్లినా మొదటాటకెళ్ళండి. ఇల్లుమాత్రం జాగ్రత్త." అంటూ ఇత్యాది సంసార మాటలుచెప్పి ప్రయాణం సాగించింది.

౨

సుశీల పుట్టింటికిపోయిన పదిహేనురోజుల దాకా మోహనరావుకునన్న మనిస్సులోలేదు. ఏపనిచెయ్యటానికి తోచదు. ఏదో మరచిపోయి నట్టుండేది. తరువాత హృదయం దిట్టపరచుకొని కాలం గడుపుతూండేవాడు. సాయంకాలమప్పుడు బజారులోకెళ్ళి క్రొత్తరకం గ్రామోఫోనుప్లేట్లు వినేవాడు.

Radio Pictures వారి 'Topaze' అనే ఫిలిం చాలా బాగుంటుందని ప్రసిద్ధి. అందులో ముఖ్యపాత్రధారి John Barrymore ఆఫిలిం వూళ్లోకొచ్చిందని మోహనరావుకు తెలిసింది. సినీమాకు పోతే మనస్సులోవున్న దిగులైనా కొంచం వొదల్తుందని మోహనరావా సాయంకాలం సినీమాకు పోదామని తలచేడు.

సాయంకాలం శుభ్రమైన గుడ్డలుధరించి జేబురుమాలుకు లీలాకు (Lilac) సెంటుపూసి సినీమాకు బయల్దేరాడు. మోహనరావు హాలులోకి వెళ్లేసరికి దీపములప్పుడే ఆర్పేశారు. జనంచాలా మంది వచ్చారు. అందులో మూడువంతులు Anglo Indians. మోహనరావు కుర్చీకోసం ఆచీకటిలో వెతుకుతుంటూంటే "You may take this chair Sir" (మీరీ కుర్చీలో కూర్చోవచ్చునండీ) అని ఒక తెల్లదొరసాని అంది తనప్రక్కనున్న కుర్చీ చూపుతూను. మోహనరావందులో కూర్చున్నాడు

కొంతసేపైన తరువాత మోహనరావు తన జేబురుమాలుతీసి ముఖం తుడుచుకుంటున్నాడు. సెంటువాసన చాలా గుమ్మగావుంది. తెల్లదొరసానగారు మొదలెట్టింది గుసగుసలు. వారికింగ్లీషులో యీక్రింది సంభాషణ జరిగింది.

"అబ్బ! మీదగ్గర సెంటు చాలాబాగుందండీ. దానిపేరేమిటండి"

"లీలాకు"

"మీరేమి చేస్తూన్నారండి, యీవూళ్లో"

"బి. యె. ప్యాసై యేమీ చెయ్యటంలేదు."

"మీకేమండి. మీహిందువులలో చాలా మంది గొప్పవారుంటారు. అందులో మీరొకరు" అంది నవ్వుతూను.

మరికొంతసేపైనపిదప "ఏమండీ యెలాగుందండీ ఫిలిం" అంది మోహనరావు భుజంమీద చెయ్యివేస్తూను. అటువంటి సంఘటనాలకదే ప్రథమం మోహనరావుకు. అతని వొళ్లు పులకరించి అదోవిధమైన వుత్సాహం జనించింది. తడబడే మాటల్తోన్నాడు "నాయకుడు వేసు పడ్డవాడవటంచేత బాగుండొచ్చు"

"చూశారాలండీ, ఆకుర్రాళ్లెంతల్లరి చేస్తున్నారో. క్లాసులో మాష్టరుండగాను, ఎంతనిర్భయం అండీ" అంది.

ఆమె మోహనరావుతో మాట్లాడుతూన్నంతసేపు మోహనరావు శరీరానికామె మెరితగిల్చేది. మధ్యమధ్య దీపములు వెలిగినపుడు మేరీ Mary అనగా తెల్లదొరసాని తననంచీనుండి అద్దము, ఫేస్ పౌడరుతీసి పువ్వుతో ముఖాని కద్దుకునేది. Lipstick (అనగా పెదిమలు మెరుపు చేసుకునేది) చాలా సార్లుపయోగించింది. ఆటయిపోయింది. మోహనరావు మేరీవైపు చూస్తూనిలబడిపోయాడు. ఆమె అతనివైపు చూచి చిరునవ్వు నవ్వి వెళ్లిపోయింది.

హోటలుకు వెళ్ళటంమాని మోహనరావు సినీమా దగ్గర హోటలులో కొంచెం Tiffin తీసుకొని యింటికి పోయాడు. మోహనరావు పక్కమీదికివాలాడు. తెల్లవార్లు ఒక్కమారైనా నిద్రపట్టలేదు. సినీమా అంగత్వరగా యెందుకైపోవాలనుకున్నాడు. ఆమెపేరైనా తెలిసికోలేకపోయానని చాలా విచారించాడు. ఆమె యెక్కడనివసిస్తుందో తెలియదు. ఇట్టివ్యామోహాల్తోటి మోహనుడుమూడు రేయింబగళ్ళు గడిపేడు.

3

అదృష్టంఅనండి,దురదృష్టంఅనండి. Topaze film అయినతరువాత "Diplomanicies" ఇది కూడా యింగ్లీషు పిలిమగుటచే దీనికికూడా తన స్నేహితురాలొస్తుందని మోహనరావు భ్రమపడ్డాడు. మధ్యాహ్నంరెండుగంటలకునోటీసందుకున్నాడు. సాయంకాలమూడుగంటలవరకు జరిగిన నాలుగు గంటలు నాలుగు యుగాలక్రింద కనిపించాయి.తన రిష్టువాచీ యెన్నిసార్లుచూచాడో లెక్కలేదు. గడియారం తప్పుతిరుగుతోందా అని అభిప్రాయ పడ్డాడు. మనస్సులో యేదో ఆందోళన.

ఏలాగో మోహనరావుమీద జాలికల్పిగడియారం 6½ గంటలు చూపింది. మోహనరావు స్నానంచేసి ముఖానికి స్నో పూసుకొని, సిల్కుపట్లాంతొడిగి, సెర్జికోటువగైరాలు వేసి పూర్తిసూటులో తయారయ్యాడు. ఆరోజేబురుమాలుకు సెంటు మరింతయెక్కువ రాశాడు. తీరాయింతావేషం వేసుకొని సినీమాకుపోతే మేరీవొస్తుందో రాదో అన్నసందేహమైనా అతని మనస్సులో పుట్టలేదు. ఏలాగోసినీమాహాలులో పడ్డాడు.

దొరసానిగారింకా రాలేదు. తానొకకుర్చీమీద కూర్చుని తనప్రక్కనున్నకుర్చీకొక జేబురుమాలు కట్టాడు. మేరీకోసం కనిపెట్టుకు చూస్తూంటే పాపం మోహనరావు కళ్ళుకాయలుకాసి పోయాయి.కొంతసేపటి మోహనరావునేత్రాలకి విందొనర్చింది ఆమెగేటులో వుండగానే చిరునవ్వు నవ్వుకుంటూ మోహనరావు దగ్గర కొచ్చింది. "మీరుకూడా వచ్చినారే, ఈ కుర్చీలో నేను కూర్చోవచ్చునా ?" అంది

"కూర్చోవచ్చు, నాఅభ్యంతరం యెంతమాత్రం లేదు"

"దీనికెవరో జేబురుమాలుకట్టారు, నేనెలా కూర్చునేది ?"

ఇప్పుడేం సమాధానంచెప్పాలో మోహనరావుకు తెలియలేదు. తడబడేమాటల్తో "అబ్బే యెవరూ కట్టలేదు. ఇందాకా Fan వెయ్యక ముందుక్కగావుంటే జేబురుమాల్తోటి విసురుకున్నాను. Fan వేశాక చేతులోనున్న జేబురు

మాలు దానిమీద పడేశాను " అన్నాడు. మేరీ మోహనరావు ప్రక్కకుర్చీలో ఆసీనురాలైంది.

ఆట జరుగుతూనేవుంది. కాని మేరీ మోహనరావు లెంతమాత్రమును చూచుటలేదు. ఆట జరుగుతూ వున్నంతసేపూ, గుసగుసలు, వేళాకోళాలు. సినీమాయింకొక పావుగంటకు పూర్తివుతుందనగా పెద్దవాన కురవటం మొదలెట్టింది. ఆట ముగిసింది. వానయింకా తగ్గలేదు. ఇంటికి పోదామంటే సూటు పాడవుతుందేమో అని మోహనరావుకు భయం. పైగా స్వంతకార్లు, జట్కాలు తప్ప అద్దెబళ్ళేవీ లేవు. అప్పుడు మేరీ మోహనరావు వైపుకు తిరిగి "నేను మా జట్కాలో వచ్చినాను, దానిలో మాయింటికిరండి, వానతగ్గేక ఆబండిలో తిరిగి మీయింటికి వెళ్ళవచ్చును. "ఆడబోయిన తీర్థ మెదురైందని మోహనుడు తత్క్షణం జట్కా యెక్కాడు.

౪

మోహను డిప్పుడు పూర్వపు మోహనుడు కాడు. అతడు K. M. Han దొరగారయ్యాడు. సర్వకాల సర్వావస్థలయందు మేరీతోనే కాలం గడుపుతూండేవాడు. సుశీల సంగతే మరచిపోయాడు. క్రేపుసిల్కు, ఫ్రెంచిసిల్కు, మొదలైన ఖరీదుగల సిల్కులుకొని మేరీకి గౌనులు కుట్టిస్తున్నాడు-ఏగుడ్డరంగుకు యే Hat సరిపోతుందో అది కొంటున్నాడు. Spencer Company కి బిల్లులు చెల్లిస్తున్నాడు.

ఒక దినమున తాను, మేరీ, ఆనందడోలిక లలో నుండగా మోహనరావు కొక శుభలేఖవచ్చింది. సుశీలకు మొగపిల్లవాడు పుట్టినట్లు సత్రింకూడ మంచిదవటంచేత పురిటిశుద్ధినాడు బారసాల చేసికొనుటకు బాగుండుటచే మోహనరావుని రమ్మని మామగారు వ్రాశారు. ఆఉత్తరం మోహనరావుకి పిడుగులా కనబడింది. ఎలాగైనా తప్పించుకుందామా అని ఆలోచిస్తున్నాడు. రావటానికి వీలులేదంటే అత్తారితాలూకు వాళ్ళెవరో వస్తారు. తన గుట్టు బయలు పడిపోతుంది. అందుచేత మేరీ వియోగం సహించి అత్తవారింటి కెళ్ళాలనుకున్నాడు.

మర్నాడు బారసాలనగా సాయంకాలానికి మోహనరావు తన అత్తారింటికి పోయాడు. అంతకుపూర్వము తనఆనందాని కాటపట్టైన అత్తవారిల్లు, మోహనరావిప్పుడు నరకకూపంలా నగుపించింది. దైవసమానమని తలచిన మామగారు కేవలం యముని సాక్షాత్కారంలా కనిపించారు. మర్నాడు బారసాల జరిగింది.. సుశీల అతిగారాబంగా తన తొలిబిడ్డ నెత్తుకొని ప్రాణేశ్వరునొద్ద కొచ్చింది. మాతాశిశువులు మోహనుడికి పెనుభూతాల్లాకనబడ్డారు. తెచ్చిపెట్టుకున్న ప్రేమతో మోహనరావు కుర్రాడిని ముద్దాడేడు. తన కర్జంటుపని వున్నదని మోహనరావు మేరీని చేరుకున్నాడు.

౫

మేరీతండ్రికి కలకత్తాకు బదిలీ అయ్యెను. మోహనరావు మేరీని విడువవలసిన వాడయ్యెను. కాని ఆమెను విడుచుట కాతడెంత మాత్రమును యిష్టము లేనివాడయి తనకున్న యావదాస్తి అమ్ముకొని తానుకూడా కలకత్తా పోయాడు.

ఎన్ని వుత్తరములు వ్రాసినను మోహన

రావుదగ్గరనుండి జవాబులు రానందున మామగారు మోహనుడింటికొచ్చాడు. కాని ఆయింట్లో కొత్తముఖాలు కనిపించాయి. సంగతంతా తెలుసుకున్నారు. ఏంచెయ్యటానికీ ఆయనికి తోచలేదు. కూతురి ముఖమెలా చూడాలా అనుకుంటున్నాడు. ఏలాగో గుండెరాయిచేసుకుని సుశీల చెవులో యీపిడుగు పడేశాడు. పాపం సుశీల బెంగచేత కృషించిపోయినది.

ఆరునెల లవగానే మోహనరావు దగ్గిర డబ్బయిపోయింది. ఇహనేం చేస్తాడు. సాధారణంగా కొంతమంది చవటలు తెనలాగే పూర్తిగా గొరగబడి యేలాచేస్తారో ఆలాచేశాడు. అదేమిటంటే మామగారిపేర వుత్తరంతనకు తక్షణం రు 500 కావాలనిన్నీ లేకుంటే తన భార్యకు నెత్తిమీదికి ముసుగు సిద్ధం చేసుకోవచ్చుననిన్నీ. తన కూతురెక్కడ ముండా మొయ్యవలసొస్తుందనో అన్నగా కలకత్తా పరిగెట్టి అల్లుడిని తీసుకొచ్చి, అల్లుడికుటుంబం కూడా పోషిస్తున్నాడు, మామగారు.

౬

"ఏమండీ సినిమాకు పోదామాఅండీ"

"అబ్బ నేను రాను"

"ఈసారి నేనుకూడా వస్తాలెండి. మీకిలాటి దెవర్తి మీదగ్గరకు రాదు"

"సుశీలా, జరిగిపోయిన సంగతెందుకు? నన్ను క్షమించు"

"క్షమించమన్నమాట మీరనొద్దు. ఇదంతా నాకర్మం" అంది సుశీల. రెండు కన్నీటిబిందువులామె చెక్కిళ్ళమీదకు జారేయి. మోహనుడామెకు దగ్గిరకు లాక్కున్నాడు.

---

# తమాషాలు.

పట్టమట్ట వెంకటమార్తాండ రామమూర్తి, కాకినాడ.

### దగా.

పంతులు:—ఏమోయిషావుకారూ! మొన్న నిచ్చిననెయ్యి అచ్చాపునెయ్యి లాంటిదని నమ్మకంగా నచ్చచెప్పిచ్చావు, అదిబొత్తిగా దగానెయ్యిసుమా.

షావు:—అటువంటిదన్నప్పుడు అందులో నేవుందండీ అర్థము. అచ్చాపునెయ్యినిస్తే అది దగా.

పంతులు:—ఏమో కాని పండగకు చేసుకున్న పిండివంటంతా వృధాగా పాడైపోయింది.

షావు:—అయ్యో ఎంతపని చేశారు. ఆపిండివంట నాకుపంపించేస్తే తీరిపోనే.

### రోగక్షేమం.

నాయుడు:—శాస్త్రిగారూ-తమదేవూరు!

శాస్త్రి:—పల్లకాటిలో రామనాథాయి పూరు. ప్రస్తుతం శలవుయిప్పిన్దహూ నాకునన్నుకొద్దిగాస్థిమితంగా లేదు పోతాను. మళ్ళొకప్పుడు ఎప్పుడైనా కలుసుకొందాములెండి.